TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 218 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, జులై 09, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## రష్యాలో మోడీకి ఘన స్వాగతం

### ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలకు మోడీ యత్నం

**మాస్కో,జూలై8(పీపుల్స్ మోటివేషన్):** ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్బా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు. మోదీ కోసం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇవాళ రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. రష్యా ఐదవ తరంటైర్ జెట్ సుఖోయ్ 57కు సంబంధించి ఇద్దరు నేతలు చర్చించ నున్నారు. యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారు చేయడంపై ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. ప్రధాని మోదీ రష్యా పర్యటనలో రక్షణ, చమురు రంగాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. ద్వైపాక్షిక సదస్సు పేరుతో మోదీ-పుతిన్ భేటీ జరుగుతున్నప్పటికీ.. ఈ సమావేశం ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది.

2

## 22 నుంచి

### ఏపీ అసెంబ్లీ సమావేశాలు




**అమరావతి,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

ఈ నెల 22 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో పూర్తి స్థాయి బ్జడెట్ ప్రవేశ పెట్టే అంశంపై ఆర్థికశాఖ తర్జన భర్జన పడుతోంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌నే కొనసాగిస్తూ ఆర్డినెన్స్ తెచ్చే అంశంపై ప్రతిపాదనలు రూపొంది స్తున్నట్లు సమాచారం. మరో నాలుగు నెలలపాటు ఓటాన్ అకౌంట్ కొనసాగేలా ఆర్డినెన్స్ తేవాలని ఆర్థిక శాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొంచెం ఆర్థిక వెసులుబాటు, వివిధ శాఖల్లోని ఆర్థిక పరిస్థితిపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది. వాటిపై స్పష్టత వచ్చాక సెప్టెంబరులో పూర్తి స్థాయి బ్జడెట్ ప్రవేశపెట్టొచ్చని యోచిస్తున్నట్లు సమాచారం. ఆర్డినెన్స్ ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు ఆమోదం కోసం ఆర్థిక శాఖ ఎదురు చూస్తోంది.

## మట్టి వినాయకులనే పూజించండి

**ప్లాస్టిక్‌ను దగ్గరకు రానీయకండి**
**ఆలయాల్లో ఆకుల్లో ప్రసాదాలు ఇవ్వాలి**
**పిఠాపురం ఆలయాల నుంచి మొదలు పెట్టండి**
**అధికారులకు డిప్యూటి సిఎం పవన్ సూచన**

**అమరావతి,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

మరికొన్ని రోజుల్లో వినాయక చవితి పండగ రానున్న నేపథ్యంలో వేడుకల్ని పర్యావరణహితంగా చేసుకోవాలని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి రోజున మట్టి వినాయకుడినే పూజించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు పవన్ ఆదేశించారు. పిఠాపురంలో మట్టి వినాయకుడి విగ్రహాలతోనే పూజలు జరిపేలా ఏర్పాటు చేయాలని సూచించారు. మన వేడుకలు, ఉత్సవాల్లో పర్యావరణహిత వస్తువులను వాడటం మేలు. వినాయక చవితి వేడుకల్లో మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గేలా ప్రజలకు అవగాహన కల్పించాని అన్నారు. దేవాలయాల్లో ప్రసాదాన్ని బటర్ పేపర్‌తో చేసిన కవర్లలో ఇవ్వడం సరికాదు. ప్రసాదాల పంపిణీకి ప్లాస్టిక్ కవర్లను కాకుండా తాటాకు బుట్టలు, ఆకుల దొన్నెలు వాడాలి. ఈ తరహా ప్రయోగం పిఠాపురం ఆలయాల నుంచే మొదలుపెట్టాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు. వినాయక చవితి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు కీలక సూచన చేశారు. పర్యావరణ హితంగా వినాయక చవితి నిర్వహించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయక చవితిని మట్టి వినాయకులే పూజించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించాలని కోరారు. కాగా వినాయక చవిత సమీపిస్తోంది. సెప్టెంబర్ 7న పండుగ జరగనుంది. తెలుగు రాష్ట్రాలతో దేశవ్యాప్తంగా ఈ పండుగ వేడుకలు ఏవిధంగా జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.



## పౌరసరఫరాల్లో భారీ అక్రమాలు

**ప్రత్యేక దృష్టి సారించినట్లు నాదెండ్ల వెల్లడి**

**విజయవాడ,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

పౌరసరఫరాల శాఖలో అవినీతి, అక్రమాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు ఆ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అవినీతిపై దృష్ట ఇపెట్టామని, అక్రమాలు బయటపడుతు న్నాయని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు అందించిన రేషన్ సరకుల్లో జరిగిన వేల కోట్ల రూపాయల అవినీతి తెలుసుకుని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇటీవల ఆకస్మిక తనిఖీలతో అధికారులను పరుగులు పెట్టించిన మంత్రి.. ప్రజలకు ఇచ్చే పంచదార, కందిపప్పు, నూనె వంటి ప్యాకెట్ల తూకంలో తేడాలు గుర్తించి పంపిణీని ఆపేశారు. తూకం తేడాలపై సంబంధింత అధికారులు, డీలర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఆయన రాష్ట్రంలోని బియ్యం, కందిపప్పు, పంచదార వ్యాపారులతో ధరల నియంత్రణపై సమావేశం నిర్వహించారు. వారికి సరఫరాలో ఎదురయ్యే ఇబ్బందులు గురించి అడిగి తెలుసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ధరల పెరుగుదలపై ఆరా తీశారు.

## దివ్యాంగ విద్యార్థులకు లోకేశ్ చేయూత

**జాతీయ విద్యాసంస్థల్లో సీట్లు వచ్చిన వారికి అండ**
**ల్యాప్‌టాప్‌లు అందచేసిన లోకేశ్**

**అమరావతి,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

పలువురు విద్యార్థులకు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ల్యాప్ ట్యాప్‌లు పంపిణీ చేశారు. వీరంతా జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందిన దివ్యాంగ విద్యార్థులు. ఇటీవలే ఆ విద్యార్థులకు నారా లోకేశ్ కారణంగా మేలు చేకూరిన సంగతి తెలిసిందే. నారా లోకేశ్ ఆదేశాల మేరకు సత్వరం జీవో 225 విడుదల చేయడం వల్ల.. రాష్ట్రంలోని కొంత మంది దివ్యాంగులైన విద్యార్థులు ఎంతో సాయం పొందారు. ప్రభుత్వం జారీ చేసిన ఆ జీవో వల్ల ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో 25 మంది దివ్యాంగ విద్యార్థులు సీట్లు పొందారు. దీంతో ఆ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఉండవల్లిలోని మంత్రి నారా లోకేశ్ నివాసానికి వచ్చారు. జీవో జారీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను మంత్రి లోకేశ్ అభినందించారు. వారికి ఉచితంగా ల్యాప్ టాప్‌లను అందించారు. 'సింపుల్ గవర్నమెంట్ - ఎఫెక్టివ్ గవర్నెన్స్' విధానంతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా చెప్పారు. 'అధికారులతో యుద్ధ ప్రాతిపదికన జీఓ 225 విడుదల చేయించడంతో ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి వంటి విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన 25మంది దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఉండవల్లి నివాసానికి వచ్చి నాకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులందరినీ అభినందించాను. వారికి ల్యాప్ ట్యాప్‌లను బహుకరించాను. సింపుల్ గవర్నమెంట్ ? ఎఫెక్టివ్ గవర్నెన్స్ విధానంలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే మా లక్ష్యం అని వివరించాను' అని మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. విజయవాడకు చెందిన మారుతీ పృథ్వీ సత్యదేవ్ అనే దివ్యాంగ విద్యార్థి జేఈఈ అడ్వాన్స్ లో దివ్యాంగుల కోటాలో 170వ ర్యాంకు తెచ్చుకున్నాడు. ఆ ప్రకారం అతనికి చెన్నై ఐఐటీలో సీటు దక్కాల్సి ఉంది. కౌన్సిలింగ్ రౌండ్ -1లో ఐఐటీ మద్రాసులో సత్యదేవ్ కు సీటు వచ్చింది. అయితే డాక్యుమెంట్ వెరిఫికేషన్ లో ఇంటర్ మెమోని అప్‌లోడ్ చేయడంలో సమస్య ఎదురైంది. ఏపీ ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం దివ్యాంగులకు లాంగ్వేజ్ స్జబెక్ట్ లలో ఒకదానికి మినహాయింపు ఉంటుంది. అలా మినహాయింపు ఉన్న స్జబెక్టు విద్యార్థి రాయరు కాబట్టి.. సర్టిఫికేట్‌లో ఎప్పటినుంచో 'ఇ' అని మాత్రమే ఉంచుతున్నారు. దీన్ని ఐఐటీ మద్రాస్ అంగీకరించ లేదు. తనకు సహాయం చేయాలని విద్యార్థి ఈ ఏడాది జూన్ 22వ తేదీన మంత్రి లోకేష్ కు వాట్సప్ ద్వారా మెసేజ్ చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్ సెకండ్ లాంగ్వేజ్ లో ఇ కి బదులుగా కనీస మార్కులు పొందుపర్చాని బోర్డు అధికారులకు ఆదేశించారు. దీంతో 35 మార్కులుగా పేర్కొంటూ.. మెమో జారీ చేసినా ఐఐటీ నుంచి అంగీకారం రాలేదు. ప్రభుత్వం నుంచి అధికారిక జీఓ ఉండాలని షరతు విధించారు. దీంతో వెంటనే జీఓ విడుదల చేయాల్సిందిగా లోకేశ్ ఆదేశాలిచ్చారు. అలా మొత్తం 25 మంది దివ్యాంగ విద్యార్థులకు ఐఐటీ, ట్రిపుల్ ఐటీ, ఎన్ఐటీ లాంటి విద్యాసంస్థల్లో సీట్లు వచ్చాయి.



## యుద్ధప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ

**అసెంబ్లీ సమావేశాలకు ముందే ఏర్పాటు**
**ఐఎస్‌బి తరహాలో బోర్డు ఏర్పాటుకు చర్యలు**
**విద్యారంగ, పారిశ్రామిక ప్రముఖలలకు సూచన**
**ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ సందర్శించిన సిఎం రేవంత్**

7



తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# రష్యాలో మోడీకి ఘన స్వాగతం










## ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలకు మోడీ యత్నం

**మాస్కో,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్బా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు. మోదీ కోసం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇవాళ రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. రష్యా ఐదవ తరం ÷టైర్ జెట్ సుఖోయ్ 57కు సంబంధించి ఇద్దరు నేతలు చర్చించ నున్నారు. యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారు చేయడంపై ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. ప్రధాని మోదీ రష్యా పర్యటనలో రక్షణ, చమురు రంగాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. ద్వైపాక్షిక సదస్సు పేరుతో మోదీ-పుతిన్ భేటీ జరుగుతున్నప్పటికీ.. ఈ సమావేశం ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు జెలెన్స్కీ నుండి నాటో వరకు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంపై దృష్టి పెట్టారు. 2025 నాటికి భారత్, రష్యాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రష్యా 2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. చెన్నై-వ్లాడివోస్టాక్ కారిడార్‌లో పెట్టుబడి ప్రణాళిక కూడా సిద్ధంగా ఉంది. రష్యా పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ అక్కడి ప్రవాస భారతీయులతో సమావేశం కానున్నారు. భారతీయ సమాజాన్ని కూడా కలవనున్నారు. భారత్, రష్యాలు తమ ఆర్థిక సంబంధాలను పటిష్టం చేసుకునేందుకు దీర్ఘకాలిక దృక్పథాన్ని అనుసరిస్తున్నాయి. దీనిపై దృష్టి సారిస్తూ ఇరు దేశాలు ముందుకు సాగుతున్నాయి. భారతదేశం రష్యాను తన బలమైన స్నేహితుడిగా భావిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. వాటిలో ప్రధానంగా ÷టైర్ జెట్ ÷ూజ-57పై ఒప్పందం. భారతదేశంలో యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారీ పరిశ్రమకు సంబంధించి ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. మ్యాంగో ఆర్మర్-పియర్సింగ్ ట్యాంక్ రౌండ్ ఫ్యాక్టరీ డీల్, సైనిక లాజిస్టిక్స్ ఒప్పందంపై చర్చ, ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు ప్రాధాన్యత, ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చర్చ, రక్షణ, చమురు, గ్యాస్‌కు సంబంధించిన అంశాలపై ఇద్దరు నేతలు చర్చించనున్నారు. 2019 తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత తొలిసారిగా పుతిన్ ఆహ్వానం మేరకు మోదీ మాస్కో వెళు న్నారు. మాస్కోలో నివసిస్తున్న భారతీయులు ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలకనున్నారు. గత 10 ఏళ్లలో ప్రధాని మోదీ రష్యాలో పర్యటించడం ఇది ఆరోసారి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు 22వ భారత్-రష్యా వార్షిక సదస్సులో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. రష్యా పర్యటన ముగించుకుని మోదీ 9వ తేదీన ఆస్ట్రియాకు వెళ్తారు. రెండు రోజుల పాటు ఆస్ట్రియాలో పర్యటించనున్నారు. 41 ఏళ్ల తర్వాత భారత ప్రధాని ఆ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి.

## వైఎస్‌కు తగిన తనయ షర్మిల

**వైఎస్ హుందా రాజకీయాలు నడిపేవారు**

**నిత్యం నవ్వుతూ..విమర్శలను సైతం స్వీకరించేవారు**

**జయంతి సభలో సిపిఐ నేత నారాయణ కితాబు**



**గుంటూరు,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి షర్మిల తగిన తనయ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ కితాబు ఇచ్చారు. వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఆమె ఇలా ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలన్న తర్వాత అనేక కష్టాలు, ఇబ్బందులుంటాయని.. వాటిని ఎదుర్కొని నిలబడాలంటూ ఈ సందర్భంగా వైఎస్ షర్మిలకు ధైర్య వచనాలు చెప్పారు. జులై 8వ తేదీ వైఎస్ఆర్ జయంతి. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్ఆర్ జయంతి వేడుక కార్యక్రమాన్ని భారీ ఎత్తున వైయస్ షర్మిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి, ఉండవల్లి అరుణ్ కుమార్, పల్లంరాజు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. వైఎస్ విజయమ్మ కూడా పాల్గొన్నారు. వీరంతా వైఎస్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నేత కె. నారాయణ మాట్లాడుతూ... వైఎస్ రాజశేఖరరెడ్డి నిగర్వి అని అన్నారు. విమర్శలను సైతం ఆహ్వానించే తత్వం అయినదని తెలిపారు. వైఎస్ఆర్ నిత్యం పంచె కట్టులో ఉండేవారన్నారు. ఓసారి పంచె కట్టు గురించి అడిగితే.. ఆయన నవ్వుతూ.. నాకు సంప్రదాయమంటూ వైఎస్ఆర్ సమాధానం ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. అయితే రాజకీయాల్లో తాను, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్ సమకాలీకులమన్నారు. నాటి నుంచి తమ మధ్య ఛలోక్తులు, సరదా సంభాషణలుండేవని తెలిపారు. పేదలు కష్టం కానీ వస్తే.. వారికి సాయం చేయకుండా వెనక్కి పంపే వారు కాదని వైఎస్ఆర్‌లోని సహజ గుణాన్ని ఈ సందర్భంగా కె.నారాయణ వివరించారు. అయితే వైఎస్ఆర్ మరణంతోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిందంటూ కుండ బద్దలు కొట్టారు. వైఎస్ఆర్ ఉండి ఉంటే.. నేడు తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఇక్కడకు వచ్చేవాడే కాదని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు.. బీఆర్ఎస్ పార్టీ సైతం ఉండేది కాదన్నారు. ఉమ్మడి ఆంధప్రదేశ్‌లోనే అందరం కలిసి ఉండేవాళ్లమని చెప్పారు. వైఎస్ఆర్, తాను ఎప్పుడైనా ఎదురుపడితే.. తన విమర్శలను సద్విమర్శలుగా తీసుకొని.. వాటి గురించి అడిగేవారన్నారు. అలాగే తమ మధ్య ఎప్పుడూ రాజకీయంగా విబేధాలే కానీ.. వ్యక్తిగతంగా తామంతా బాగానే ఉండేవాళ్లమన్నారు. ఇక వైఎస్ఆర్ ఎన్నో కష్టాలు పడి.. ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని వివరించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అప్పటి నేతలు చాలా మంది వైఎస్ఆర్‌ను పలు రకాలుగా ఇబ్బందులు గురి చేశారన్నారు. ఈ రోజు జరిగిన వైఎస్ఆర్ జయంతి కార్యక్రమానికి తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణతోపాటు వివిధ పార్టీల నేతలు, ఆయన అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీలో నాయకుడిగా వైఎస్ రాజశేఖరరెడ్డి అంచలంచలుగా ఎదిగిన తీరు, ముఖ్యమంత్రిగా ఆయన అమలు చేసిన పథకాలు, తీసుకున్న కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా పలువురు నేతలు గుర్తు చేసుకున్నారు. మరోవైపు వైఎస్ షర్మిల ఏర్పాటు చేసిన ఈ జయంతి కార్యక్రమానికి వైసీపీలోని కీలక నేతలంతా దూరంగా ఉన్నారు.

## ట్రాలీని వేగంగా ఢీకొన్న కారు

**నలుగురు వ్యక్తుల దుర్మరణం**

**ఏలూరు,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

జిల్లాలోని ద్వారకాతిరుమల మండలం లక్ష్మి నగర్ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న ట్రాలీ లారీని అతి వేగంగా దూసుకొచ్చిన ఎర్టిగా కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు రాచభత్తుని భాగ్యశ్రీ (26), బొమ్మ కమలాదేవి (53), నాగ నితిన్ కుమార్ (5) గా గుర్తించారు. మాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే గాయపడిన దుర్గా వంశీ, బాలుడు నాగ షణ్ముక్‌ను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. మృతులు రాజవోలుకు చెందినవారుగా తెలుస్తోంది. వీరంతా హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## షెడ్యూల్ ప్రకారమే తెలంగాణలో డీఎస్సీ పరీక్షలు

**హైదరాబాద్,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో డీఎస్సీ పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు ఉంటాయని పేర్కొంది. ఇటీవలే టెట్ ఫలితాలు విడుదలయ్యాయి. టెట్‌కు, డీఎస్సీకి భిన్నమైన సిలబస్ ఉండటంతో చదవడానికి సమయం సరిపోవడం లేదని పలువురు అభ్యర్థులు సోమవారం ఉదయం లక్డీకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి యత్నించారు.ఈ నేపథ్యంలోనే డీఎస్సీ పరీక్షల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు లేదని ప్రకటన వెలువడటం గమనార్హం.

## మణిపూర్‌లో మరోమారు రాహుల్ పర్యటన

**శరణార్థి శిబిరాల్లో బాధితులకు పరామర్శ**

**ఇంఫాల్,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

మణిపూర్‌లోని జిరిబం, చురచంద్‌పూర్ జిల్లాలలోని పునరావాస శిబిరాలను లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సోమవారం సందర్శించి అక్కడ తలదాచుకున్న నిర్వాసితులతో మాట్లాడారు. గత ఏడాది మే నెలలో ప్రారంభమైన జాతుల మధ్య ఘర్షణలలో ఇప్పటి వరకు 200 మంది మరణించగా నిర్వాసితులైన పౌరులు సహాయ శిబిరాలలో తలదాచుకున్నారు. మణిపూర్‌లోని రెండు లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న తర్వాత ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మొట్టమొదటిసారి సంక్షుభిత రాష్ట్రాన్ని సందర్శిస్తున్నారు. ఘర్షణలు ప్రారంభమైన తర్వాత రాహుల్ గాంధీ మణిపూర్‌ను సందర్శించడం ఇది మూడవసారి. ఈ ఏడాది జనవరిలో రాహుల్ తన భారత్ జోడో న్యాయ యాత్రను మణిపూర్ నుంచే మొదలు పెట్టడం విశేషం. తన తాజా పర్యటనలో రాహుల్ మొదగటా జిరిబం హయ్యర్ సెకండరీ స్కూలులో నెలకొల్పిన సహాయ శిబిరాన్ని సందర్శించారు. తాము ఎదుర్కొన్న దుర్భర పరిస్థితిని, తమ అనుభవాలను జిరిబంలో నిర్వాసితులు రాహుల్ గాంధీకి వివరించినట్లు మణిపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కీషం మేఘచంద్ర విలేకరులకు తెలిపారు. వారికి అవసరాలు ఏమిటో కూడా రాహుల్ నిర్వాసితులను అడిగి తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి కాని, ముఖ్యమంత్రి కాని తమ వద్దకు రాలేదని ఒక బాలిక రాహుల్‌కు చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించాలని ఆ బాలిక రాహుల్‌ను కోరినట్లు ఆయన చెప్పారు. జిరిబంలో రాహుల్ గాంధీని కలుసుకునేందుకు వేలాది మంది తరలివచ్చారని, రాహుల్‌కు తమ కష్టాలు చెప్పుకుంటూ కన్నీరు పెట్టుకున్నారని మేఘచంద్ర తెలిపారు. జిరిబం నుంచి అస్సాంలోని సిల్చర్ మీదుగా రోడ్డు మార్గంలో ఇంఫాల్ విమానాశ్రయం చేరుకున్న రాహుల్ చురంద్‌పూర్ ఇజిల్లాలోని తుయిబాంగ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాన్ని సందర్శించారు. అక్కడ కూడా ఆయన నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలకు మద్దతు ఇవ్వడంతోపాటు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేయడమే రాహుల్ గాంధీ పర్యటన లక్ష్మని మేఘచంద్ర తెలిపారు. ఇటీవల జరిగిన ఘర్షణలలో తీవ్రంగా నష్టపోయిన బాధితుల సమస్యలను తెలుసుకోవడం పట్ల కాంగ్రెస్ చూపుతున్న చిత్తశుద్ధికి ఈ పర్యటనే నిదర్శనమని ఆయన అన్నారు. మణిపూర్‌లో గత ఏడాది మే నెలలో మైతీ, కుకీ జాతుల మధ్య ప్రారంభమైన హింసాత్మక ఘర్షణలలో 200 మందికిపైగా ఇరుపక్షాల ప్రజలు మరణించారు.

## ఎన్నికల్లో ఇవిఎంల ట్యాంపరింగ్

**ఫలితాలపై అనేక అనుమానాలు ఉన్నాయి**

**మాజీ డిప్యూటి సిఎం నారాయణస్వామి విమర్శలు**

**చిత్తూరు,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికల ఫలితాలు, ఇవిఎం ట్యాంపరింగ్‌లపై అనేక అనుమానాలు ఉన్నాయని, అయితే ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. జగన్ మంచి చేసినా ఎలా ఓడిపోయారు అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయన్నారు. ఎన్నికలు ఎలా జరిగాయో.. ఎలా టాపరింగ్ జరిగిందో.. కూటమి పార్టీ ఎలా గెలిచిందో అనేది దేశమంతా కోడై కూస్తోందన్నారు. అన్ని విషయాలు త్వరలోనే బయటపడతాయని అన్నారు. తప్పు చేస్తే తనను అయినా సరే జైల్లో పెట్టి నిలదీయాలని.. అంతేకానీ వైసీపీకి ఓట్లు వేశారన్న పేదలపై కక్ష కట్టొద్దన్నారు. వైసీపీ నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే, ఎంపీలను ఇతర లీడర్లను కాల్చి పడేయాలని.. ఇలా చేస్తే భవిష్యత్తులో వారికి ఎదురే ఉండదని.. ఇష్టం వచ్చినట్లు దేశంలోనూ, రాష్ట్రంలోనూ పాలించుకోవచ్చంటూ ÷ర్ అయ్యారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా పోటీ చేయవచ్చని.. ఎవరైనా ఎవరికైనా ఓటు వేయవచ్చన్నారు. అంతమాత్రాన టీడీపీకి ఓటు వేయలేదనే నేపంతో గ్రామాల్లో ఆందోళనలు సృష్టించి దాడి చేసి ఇల్లును ధ్వంసం చేయడం చూస్తుంటే ప్రధానమంత్రికి, ముఖ్యమంత్రికి పేదవారు ఓటు వేయడమే శాపంగా మారిన ట్లుందన్నారు. 'ఇటీవల జరిగిన ఎన్నికల్లో మీరు ఎలా గెలిచారో దేశ ప్రజలందరికీ తెలుసు. ఇకనైనా ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలుపై దాడిని ఆపండి. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి. గ్రామాల్లో వైఎస్ఆర్సీపీ సానుభూతి పరులపై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు' అంటూ మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తితిదే మాజీ ఈవో, చైర్మన్ పై సీఎస్‌కు ఫిర్యాదు

**అమరావతి,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) మాజీ ఈవో ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై సీఎస్ నీరబ్‌కుమార్‌కు తెదేపా నేతలు కొందరు చేశారు. వైకాపాకు లబ్ధి చేకూర్చేందుకు ధర్మారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి అక్రమాలకు తెగబడ్డారని, సంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిపై సీబీ సీఐడీ లేదా విజిలెన్స్ శాఖతో విచారణ జరిపించి అక్రమాలను వెలికి తీయాలని కోరారు. నియమాలకు విరుద్ధంగా ఐఏఎస్ అధికారిని కాకుండా ధర్మారెడ్డిని జేఈవోగా తర్వాత ఈవోగా అప్పటి జగన్ సర్కార్ నియమించిందని తెదేపా నేతలు ఆరోపించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకునే బడా పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో తనకున్న పరిచయాలను ధర్మారెడ్డి దుర్వినియోగం చేస్తూ ఎన్నికల సమయంలో వైకాపాకు విరాళాల సేకరణకు మార్గంగా మార్చుకున్నారని విమర్శించారు. తిరుమలలో అతిథిగృహాలకు కేటాయించే భూముల్లో కూడా ధర్మారెడ్డి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించలేదని మండిపడ్డారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । జూలై । 09 । 2024



# కప్పట్రాళ్ల విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి - ఆకే రవి కృష్ణ ఐపీఎస్





**దేవనకొండ, జూలై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం కప్పట్రాళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కప్పట్రాళ్ల గ్రామ దత్త పుత్రుడు కర్నూలు జిల్లా మాజీ ఎస్పీ ఆకె రవికృష్ణ ఐపీఎస్ తండ్రిగారైన ఆకే పల్లంరాజు గారి జ్ఞాపకార్థం ఈ సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కప్పట్రాల విద్యార్థులకు బహుమతిగా కే ఈరన్న స్కూల్ ఫస్ట్ రావడం జరిగింది. ఈయనకు 5000 రూపాయలు అందించడం జరిగింది. స్కూల్ సెకండ్ వచ్చిన విద్యార్థులు అయినా కే మహేష్, బి అరుణాచలం ఇద్దరికీ ఒకొకరికి 2500 చొప్పున ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కప్పట్రాళ్ల విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, గ్రామం నుండి ఐఏఎస్ ఐపీఎస్ లో రావాలని గత జిల్లా ఎస్పీ వర్చువల్ గా విద్యార్థులకు సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంతి, పూర్వ ప్రధానోపాధ్యాయులు రామరాజు, వ్యవసాయ అధికారి అక్బర్ భాష,పాఠశాల సిబ్బంది, ప్రోగ్రాం మేనేజర్ బి నారాయణ, రైతు సంఘం అధ్యక్షులు రాజు, సిఆర్పి గంగన్న, చింతమాను రవికుమార్, కౌలుట్లయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్డు శుభ్రతే కౌన్సిలర్ ధ్యేయం






**నర్సంపేట, జూలై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం రోజున 11వ వార్డ్ కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్ అధ్వర్యంలో వార్డులో గల సమస్యలను ఇల్లు ఇల్లు తిరిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని మరియు మున్సిపల్ కమిషనర్ కి వార్డులోని సమస్యలను తెలియజేశారు.వార్డులో రోడ్డుపై చెత్త పేరికపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి వార్డు ప్రజలు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. అని తెలియజేస్తున్నారు. వర్ష కాలం కావున ప్రజలు అప్రమత్తంగా వుండాలి అని కౌన్సిలర్ కోరారు .ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్,సంగెపు శ్రీధర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్రాలకు అప్పగించాలి : పీడీఎస్యూ





**నంద్యాల, జూలై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

నీట్ పేపర్ లీకేజీ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని నీట్ పరీక్షలు రద్దు చేసే విధంగా ప్రయత్నం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం రోజు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నంద్యాల జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ రాజకుమారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ సమస్యపై అసెంబ్లీలో పార్లమెంట్లో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రజాప్రతినిధులు గళం విప్పాలని కోరారు ఒకే పరీక్షలో 67 మందికి ఫస్ట్ ర్యాంకులు ఏ విధంగా వస్తాయని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు పరీక్ష పేపర్ లీకేజ్ జరిగిన కూడా అవినీతి జరగలేదని కేంద్ర ప్రభుత్వం అప్పటికి వేయడం సిగ్గుచేటు అని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి దాదాపు 70 వేల మంది నీట్ ఎగ్జాం రాసారని వారికి న్యాయం చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తెలిపారు స్వయంగా విద్యార్థులే 30 లక్షలకు పరీక్ష పేపర్ ను తీసుకున్నామని చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం దానిపై ఇంతవరకు కూడా నోరు మెదపకపోవడం చాలా దారుణమని తెలిపారు దానికి కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాను వెంటనే బర్త్ రఫ్ చేయాలని నీట్ పరీక్షా నిర్వహణను రాష్ట్రాలకే అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాం నీట్ పరీక్షల నిర్వహించడంలో విఫలమైన ఎన్ టి ఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని కోరారు.

## ఉచితంగా కూరగాయల విత్తనాల పంపిణీ

తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్వర్యంలో....



**నెక్కొండ, జూలై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామంలో తెలంగాణ అంబెడ్కర్ సంఘం ఆధ్వర్యంలో దాదాపు 150 మందికి ఉచితంగా కూరగాయాల విత్తనాలను పంపిణి చేశారు. ఇరు రాష్ట్రాలలో కూరగాయలు ధరలు కొండెక్కుతున్న విషయం విదితమే. ఈ సంధర్భంగా అలంఖానిపేట గ్రామంలోని తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము కార్తీక్ ఆలోచన మేరకు ఉచితంగా కూరగాయల విత్తనాలను సరఫరా చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పేద, మద్య తరగతి కుటుంబాలు కూరగాయలు కొనలేనిస్థితిలో ఉన్నాయని, ప్రతి ఇంటికి కూరగాయల విత్తనాలను సరఫరా చేయడం వలన వారికున్న ఇంటి ఆవరణంలో తాజా ఆకుకూరలు, కూరగాయలు పండించుకోవచ్చని, వారి కుటుంబ అవసరాలకు కొంత ఖర్చు కూడా తగ్గిచ్చొచ్చని, తాజాగా మన ఇంటి ఆవరణంలో పండించిన కూరగాయలను తినడం ద్వారా ఆరోగ్య సమస్యలు రావని అన్నారు. సేంద్రియ ఎరువుల సహాయంతో కూరగాయలను పండిస్తే ఆరోగ్యానికి చాల మంచిది అని మార్కెట్లో కొనే కూరగాయలు ఫెర్టిలైజర్ సహాయంతో పండిస్తున్నారని, వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి గడ్డం వెంకటేష్, దంతాల సల్మాన్ రాజ్, దంతాల అశోక్, కొమ్ము శ్రవణ్, దంతాల శ్రీకాంత్, సౌరపు అనిల్, సౌరపు రాజు, గడ్డం సింహాద్రి, మనుబోతుల శ్రీనివాస్, జల్లె దేవేందర్, జల్లె భాను, గడ్డం చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## శేరిపల్లి గ్రామంలో సిఎస్‌సి హెల్త్ క్యాంప్



**శ్రీరంగాపూర్ /వనపర్తి, జులై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శేరుపల్లి గ్రామం లో సి ఎస్ సి హెల్త్ క్యాంప్ అధ్వారంలో లేబర్ కార్డు కలిగి ఉన్న కార్మికుల కు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు సి ఎస్ సి మేనేజర్ వెంకటేశ్వర్లు జిల్లా కోఆర్డిటర్ పి.ప్రశాంత్ కుమార్ తెలిపారు మరియు క్యాంప్ కోఆర్డినేటర్ సి శ్రావణి పాల్గొన్నారు లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి కార్మికునికి 50 రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది ఈ ఉచిత ఆరోగ్య పరీక్షల వల ఎన్నో రకాల లాభాలు కలిగి ఉన్నాయి అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామంలో నీ మేస్త్రి సంఘం అధ్యక్షులు శేరుపల్లి వెంకటేష్ సాగర్ ఆటో రాజు ఎస్. కురుమూర్తి, ఎం. దొరబాబు, ఎం. జనార్ధన్, డి. చంద్రయ్య .తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మండల అధ్యక్షుడు బి.రాములు యాదవ్



**శ్రీరంగాపూర్/వనపర్తి, జులై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నీ అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది రాములు యాదవ్ వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ 108,104 వంటి వైద్య సేవలు, రైతు రుణమాఫీ, స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్, వంటి ఎన్నో సంచాలనాత్మక పథకాలను తీసుకొచ్చి పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపారని కొనియాడారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి స్ఫూర్తి వారి ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన కృషి చేస్తుందని తెలుపుతూ వారికి ఘన నివాళు లర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు,శ్రీరంగాపూర్ మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు విష్ణు ముదిరాజ్, కంబలాపూర్ ఎంపిటిసి ఎల్ల స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, మండల రైతు కమిటీ అధ్యక్షుడు %ా%. రాములు, రామరాజు, మద్దిలేటి, బొక్కలయ్య, బహుజన రమేష్, మహేష్ గౌడ్, అంజి, బి. ఆంజనేయులు, శీను, చింతలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్, చందు, అరవింద్, సోషల్ మీడియా సోప్పరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# మదాసి/మదారి కురువలను ఎస్సి సర్టిఫికెట్ ఇవ్వాలి


**జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు**



**కర్నూలు, జులై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రభుత్వం చేపట్టిన సుమోటో గా చేపట్టిన కుల ధృవీకరణ పత్రం జారీ లో కురువ లను మదాసి/మదారి కురువ ఎస్ సి కుల ధృవీకరణ పత్రం అందజేయాలని మదాసి/మదారి కురువ రాష్ట్ర నాయకులు సుంకన్న తెలిపారు.సోమవారం కుల ధృవీకరణ పత్రంలో రెవెన్యూ అధికారులు కొన్నేళ్లుగా కురువ అని పిలవబడే మదాసి/మదారి కురువ లకు, కురుబ/కురుమ అని బిసి గా కుల పత్రం అందజేస్తున్నారని తెలిపారు. చేస్తున్నారు.ప్రభుత్వం చేపట్టిన సుమొటొ గా కులధృవీకరణ పత్రంలో కుల మార్పిడి చేస్తుండడంతో మేము బహిష్కరిస్తున్నమని తెలిపారు.కావున మాకు మదాసి, మదారి కురువగా కులధృవీకరణ పత్రాలు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. కలెక్టర్ రంజిత్ భాష స్పందిస్తూ విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.మనేకుర్తి గ్రామ మాదాసి మాదారి కురువ నాయకులు సుంకన్న ,ఎం సురేష్ ,ఎం నాగరాజు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి గుడిలో విగ్రహాల చోరీ



**బేతంచర్ల, జూలై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచర్ల పట్టణంలోని బుగానపల్లె వెళ్లే రహదారిలో నీ అయ్యప్ప స్వామి గుడిలోని ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది సోమవారం ఉదయము ఆలయానికి వచ్చిన నిర్వాహకులు ఆలయ తాళాలు పగలగొట్టి ఉండడంతో నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు పోలీసులు ఆలయం ఆలయాన్ని చేరుకొని ఆలయాన్ని తనిక నిర్వహించారు వినాయక సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహాలు 2లక్షలు విలువచేసే పంచలోహ చొరికి గురైనట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు దీనిపై కేసు నమోదు చేసుకొని పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

# అనాథ మృతుడుకి అంత్యక్రియలు



**బేతంచెర్ల, జూలై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచర్ల మండల పరిధిలోని గుంటుపల్లె గ్రామంలో రాజు 24 సం పచ్చకామెర్ల వ్యాధితో సోమవారం మృతి చెందాడు మృతునికి బంధువులు ఎవరు లేకపోవడంతో స్థానికులు అంత్యక్రియలు నిర్వహించాలని ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు వన్నూరు భాషను కోరారు ఆయన పోలీసులకు తెలియపరచి మృతుని గ్రామంలోనీ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ రాఘవ,అక్బర్,మాభాష పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ కొనివ్వలేదని యువకుడు ఆత్మహత్య

**ఆదిలాబాద్,జూలై8(పీపుల్స్ మోటివేషన్):** ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ సెల్‌ఫోన్ వాడుతున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఫోన్‌ను వినియోగిస్తున్నారు. సెల్‌ఫోన్ లేకుండా ఒక్క నిమిషం కూడా ఉండలేని పరిస్థితి ఏర్పడింది. ఇక సెల్‌ఫోన్ లేకుండా ఓ గంట సేపు ఉన్నారంటే పిచ్చిపిచ్చిగా ప్రవర్తించేవాళ్లు కూడా ఉన్నారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే లోకాన్నే మరిచిపోతారు. రోజురోజుకు జనాల్లో సెల్‌ఫోన్ పిచ్చి పెరిగిపోతోంది. తాజాగా ఓ యువకుడు సెల్‌ఫోన్ కొనివ్వలేదని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. తలమడుగు మండలంలోని ఉమ్రి గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకొని మేస్త్రం కృష్ణ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మేస్త్రం కృష్ణ సెల్‌ఫోన్ కొనివ్వాలని తన తల్లిదండ్రులు అడిగాడు. ఈ క్రమంలోనే తల్లిదండ్రులు అతడిని మందలించారు. సెల్‌ఫోన్ కొనివ్వమని తల్లిదండ్రులు మందలించడంతో ఈ నెల 3న మేస్త్రం కృష్ణ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఊరికి చివరన ఉన్న గుట్టపైన చెట్టుకు ఉరేసుకున్నాడు. స్థానికులు ఈ విషయాన్ని ఇవాళ గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# అభివృద్ధికి అడ్డొస్తే తొక్కుతా - బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి





**డాక్టర్.బైరెడ్డి శబరి వ్యక్తి కాదు శక్తి**
**నంద్యాల పార్లమెంట్ అభివృద్ధే లక్ష్యం**
**సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు, ప్రజాసేవ చేసేందుకే వచ్చాం.**
**నా బిడ్డను మీ చేతుల్లో పెడుతున్న శబరికి అండగా నిలువండి**
**విజనరీ నేతలు ప్రధాని నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు**
**కాటసాని రౌడీ రాజకీయం చేస్తే గుండుకొట్టించి సున్నం బొట్లు పెట్టి ఊరేగిస్తా..**
**నందికొట్కూరులో మా పార్టీ వల్లే కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారు వారికీ ప్రజలే గుణపాఠం చెబుతారు.**
**పసుపుమయమైన నందికొట్కూరు**
**నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరికి అపూర్వ ఘన స్వాగతం**
**జై బైరెడ్డి నినాధాలతో మారుమ్రోగిన నందికొట్కూరు**
**బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరిలపై పూలవర్షం**

**నందికొట్కూరు, జులై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

అభివృద్ధికి ఎవరు అడ్డుగా నిలిచినా తొక్కుకుంటూ ముందుకు సాగుతామని, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధే లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలుగా ఘన విజయం సాధించి తొలిసారి సొంత గడ్డ నందికొట్కూరుకు వచ్చిన డాక్టర్. బైరెడ్డి శబరికి అపూర్వ ఘన స్వాగతం లభించింది. సోమవారం నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బైరెడ్డి కాంప్లెక్స్ కు ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి చేరుకోగానే వేలాది మంది టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు ఎదురేగి భారీ గజమాలతో స్వాగతం పలికి సత్కరించారు. బైరెడ్డి కాంప్లెక్స్ లోని టీడీపీ కార్యాలయం నుంచి ఓపెన్ టాప్ వాహనంపై మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి, బైరెడ్డి విష్టువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్. కాకరవాడ చిన్న వెంకటస్వామి తదితరులు వేలాదిగా తరలివచ్చిన అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. డప్పు వాయిద్యాలు, మేళా తాళాలు, భజనలు, వివిధ వేషాధారణ నృత్యాల ఆనందోత్సవాల పండుగ వాతావరణం మధ్య కెజీ రోడ్డు గుండా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం సెంటర్ కు చేరుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి శబరి ల భారీ కటౌట్లు, బ్యానర్లు, ఫ్లెక్సీ లతో నందికొట్కూరు పట్టణం పసుపు మాయం అయింది. పటేల్ సెంటర్ లో జరిగిన బహిరంగసభలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శబరి విజయానికి కృషి చేసిన మీ అందరికి పేరు పేరునా ధన్యవాదములు అన్నారు. శబరి వ్యక్తి కాదు శక్తి అని ఇటీవల పార్లమెంట్ వేదిక ద్వారా నిరూపణ అయిందన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో కొందరు చిల్లర రాజకీయాలు మొదలుపెట్టారు, వారికీ ప్రజలే గుణపాఠం చెబుతారని బైరెడ్డి స్పష్టం చేశారు. తనపైన, తన కూతురు శబరిపై చంద్రబాబుకు లేనిపోని అవాస్తవాలు చెప్పారని, అది లెక్క చేయకుండా శబరికి నంద్యాల ఎంపీ టిక్కెట్ ఇచ్చారని, మీ అందరి దీవెనలతో శబరి ఎంపీ గా విజయం సాధించారన్నారు. మీ కష్టాలు తొలగించేందుకు శబరి పనిచేస్తుందని బైరెడ్డి హామీ ఇచ్చారు. అభివృద్ధికి సహకరించండి, అవినీతికి పాల్పడితే, ప్రజలను పిడిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేదిలేదని, తాట తీస్తానని బైరెడ్డి హెచ్చరించ్చారు. జై తెలుగుదేశం, జై ఎన్టీఆర్, జై చంద్రబాబు అంటూ బైరెడ్డి నినదించడంతో ఒక్కసారిగా వేలాది గొంతులు కలిసి నినాదాలు చేయడంతో కెజీ రోడ్డు దద్దరిలింది. ఎవరికీ భయపడవద్దు మీకు ఏ కష్టం వచ్చినా మీ బైరెడ్డి ఉన్నాడని మరువవద్దు అని భరోసా ఇచ్చారు. నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి మాట్లాడుతూ.. దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడా చూడని, చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులకు, వితంతు, వంటరి మహిళలకు రూ.4 వేలు, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు పెంచి ఉద్యోగుల నెల జీతం లా వారి ఇంటి వద్దకే పింఛన్ అందించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే దక్కిందన్నారు. తన విజయానికి కృషి చేసిన పార్లమెంట్ పరిధిలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదములు అని శబరి అన్నారు. మీ సేవకురాలిగా పార్లమెంట్ పరిధిలో పనిచేస్తానని శబరి హామీ ఇచ్చారు. అనంతరం భారీ ర్యాలీగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటికి వెళ్ళగా ఎంపీ గా విజయం సాధించి తొలిసారి పుట్టింటికి వచ్చిన బైరెడ్డి శబరికి మహిళలు దిష్టి తీసి, హారతి పట్టి ఆడపడుచును ఇంట్లో కి ఆహ్వానించారు.

# బేతంచెర్లలో ఘనంగా వైయస్సార్ 75వ జయంతి వేడుకలు

**బేతంచర్ల, జూలై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచెర్ల పట్టణంలోని ఘనంగా వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలను నిర్వహించారు పేదల జీవితాలలో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి దివగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి,అని ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చల్లం రెడ్డి, అన్నారు సోమవారం వైయస్సార్ జయంతి సందర్భంగా వైసిపి కార్యాలయం నుండి ర్యాలీగా ఆయన విగ్రహం వరకు బయలుదేరి ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు పండ్లు బ్రెడ్లు పంపించేశారు ఈ కార్యక్రమంలో బాబుల్ రెడ్డి, కాజ, మృత్యుంజవలి,రామచంద్రుడు, గుని నాగరాజ్, మురళీకృష్ణ,మురళీధర్ రెడ్డి,వెంకీ రెడ్డి, యాకోబు,గుమ్మగల రాజు, తదితరులు పాల్గొన్నారు.



# బీచ్ రోడ్డుకు మోక్షం ఎప్పుడు ?





**రోడ్డు నిండా గుంతలే గుంతలు**
**బీచ్ రోడ్డు రహదారి ప్రాణాంతకం**
**భయం బ్రాంతులు చెందుతున్న ప్రయాణికులు**
**నిద్రమత్తులో ఆర్ అండ్ బి అధికారులు**


**యు.కొత్తపల్లి/ పిఠాపురం, జులై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

కాకినాడ నుండి తుని వెళ్లే బీచ్ రోడ్ పరిస్థితి అద్వానంగా తయారయింది ప్రయాణికులు బీచ్ రోడ్ నుంచి వెళ్లాలంటే భయంబ్రాంతులు చెందుతున్నారు. నేమం నుండి ఉప్పాడ బీచ్ రోడ్ అడుక్కో గుంతల తయారైంది రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గోతులు తో దర్శనం ఇస్తుంది. గత ప్రభుత్వంలో ఈ బీచ్ రోడ్ ను గాలికి వదిలేసింది ఎన్నోసార్లు పత్రికలో కథనాలు రాసినప్పటికీ ప్రభుత్వం మరియు ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోలేదు! "ఈ రోడ్డు మార్గంలో రావాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని రావాల్సిందే ఎందుకంటే ఎన్నోసార్లు ప్రమాదాలు జరిగాయి ఇక్కడ ఆదమరిస్తే అంతే సంగతులు!! రోడ్డుకు అటు ఇటు పెద్ద పెద్ద గోతులు కనబడుతుంటాయి. చీకటి పడుతుందంటే ఈ బీచ్ రోడ్డు నుండి రావాలంటే ఓ పక్క సముద్ర కెరటాలు మరోపక్క గోతులు కొత్తవారు రావడానికి సాహసించరు. తుఫాన్లు వచ్చినప్పుడు కెరటాలు తాకిడికి రాళ్లు రోడ్డు మధ్యలోకి రావడం వాటిని ఆర్ అండ్ బి అధికారులు తొలగించడం సంగతి మీ అందరికీ తెలిసినదే. గతంలో ఈ బీచ్ రోడ్ కోసం చాలా పెద్ద దినపత్రికలలో కథలను వచ్చినప్పుడుకి ప్రభుత్వంలో ఎప్పుడూ చలనం కనపడలేదు. కొన్ని వందల మంది వాహనదారులు ఈ రోడ్డుపై నుండి వెళ్తూ వస్తుంటారు. ప్రతి ఒక్కరు అదే మాట బీచ్ రోడ్ కి మోక్షం ఇప్పుడు కలుగుతుంది అనేవారు. కొంతమంది ఈ రోడ్డు నుండి వెళ్లలేక పిఠాపురం నుండి కాకినాడ వెళ్తుంటారు తుఫాను వచ్చినప్పుడు సముద్ర కెరటాల తాకిడికి రోడ్డు పూర్తిగా దెబ్బ తినడం అమావాస్య పౌర్ణమికి ఆటుపోటుతో సముద్ర కెరటాలు రోడ్డుపైకి రావడం దీంతో ఇటుగా వచ్చే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఒక్కసారిగా సముద్రం కెరటాలు ప్రయాణికుల మీదకి రావడంతో భయం బ్రాంతులు చెందుతున్నారు. ఈ రోడ్డుపై నుండి రావాలంటే కొంతమంది ఇష్టపడటం లేదు ఎందుచేతంటే టు వీలర్ ఆటోలు గోతులో పడగానే వారు నొప్పులతో బాధపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గత ప్రభుత్వం పట్టించుకోకపోయినా ఎన్డీఏ ప్రభుత్వం పరిశీలించి గత పూర్వ వైభవం తీసుకురావాలని బీచ్ రోడ్డుకు మరమ్మత్తులు చేసి కొత్తగా రోడ్డు నిర్మించాలని ప్రయాణికులు ఆశిస్తున్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం

**-రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగేటు ఎర్రి స్వామి**

జాతీయ పునర్నిర్మాణమే ధ్యేయంగా స్వామి వివేకానంద చెప్పినటువంటి మాటలే బాటగా "విద్య జీవితం కోసం జీవితం దేశం కోసం" అంటూ గత 75 సంవత్సరాలుగా ఈ దేశంలోని విద్యార్థిలోకాన్ని ఏబీవీపీ అనే నాలుగు అక్షరాలు జాతీయ భావాలు కలిగినటువంటి విద్యార్థులను తయారు చేస్తూ 1949 జులై 9న ఢిల్లీలో ప్రారంభమైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ భారత్ మాతాకీ జై నినాదమే నిత్య ప్రేరణ. విద్యార్థులకు ఏ సమస్యలు వచ్చినా తనదైన శైలిలో నిర్మాణాత్మక ఉద్యమాలు మరియు ఆందోళనాత్మకమైన ఉద్యమాలు నిర్వహించి విద్యార్థుల శ్రేయసే ప్రధాన ధ్యేయంగా సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తున్న దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ ఏబీవీపీ జాతీయ్ సమస్యలపై,విద్యారంగ సమస్యలపై,ప్రకృతి వైపరీత్యాల సమయంలోను కరోనా ఆపద సమయంలో ను ఎప్పటికప్పుడు విద్యార్థి పరిషత్ కార్యకర్తలుగా మేమున్నామంటూ ఈ భరతమాత దాస్య సుంకలాలు తెంచడానికై క్షణం క్షణం మా క్షణం క్షణం భరతమాతకే సమర్పణం అంటూ విద్యార్థులు ఎగసిపడే కాకడాలలా 1991 సంవత్సరంలో కాశ్మీర్ సమస్యపై ఉగ్రవాదులకు వ్యతిరేకంగా వేలాదిమంది విద్యార్థులతో "చలో కాశ్మీర్" ను నిర్వహించి జాతీయ జెండాను సగర్భంగా ఎగరవేసింది. 2020 సంవత్సరంలో బాంగ్లాదేశి అక్రమ చొరబాట్లను నిరసిస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థుల లోకాన్ని జాగృతం చేసి 50వేల మంది విద్యార్థులతో "ఛలో చికెన్ నెక్ " కార్యక్రమాన్ని నిర్వహించి ఈ దేశ పాలకులకు కళ్ళు తెరిపించింది. తుపాకి ద్వారా రాజ్యాన్ని శాసించాలని రాడికల్ సిద్ధాంతానికి వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదిరొడ్డి ఆ సిద్ధాంతాన్ని తరిమిగొట్టి "సేవ్ క్యాంపస్ – సేవ్ నేషన్ " పేరుతో విశ్వవిద్యాలయాలను సరస్వతీనిలయ కేంద్రంగా మార్చిన ఘనత ఏబీవీపీ దే. దేశంలోనే కాదు ఆంధ్ర రాష్ట్రంలో సైతం ఇంటర్, ఎంసెట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా కార్పొరేట్ కళాశాలలో అక్రమాలకు వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల స్కాలర్ షిప్ విడుదల కోరుతూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల కోరుతూ కలెక్టరేట్ లు మరియు సెక్రటేరియట్ సమస్యల పరిష్కారానికి విజయవంతమైన ఉద్యమాలు నిర్వహించిన ఘనత ఏబీవీపీ కే దక్కుతుంది. కోనసీమ తుఫాను సమయంలో విశాఖపట్నంలో హుదూద్ తుఫాన్ సమయంలో వివిధ జిల్లాలలో వరదలు సమయంలో విద్యార్థి లోకానికి అవసరమైన పుస్తకాలు అందించింది.




ఉచిత వైద్య ఉచిత కంటి వైద్య శిబిరాలు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు వివిధ సేవలు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా కరోనా విపత్కర పరిస్థితులలోనూ పేదలకు నిత్యం అవసరాలు అందించడం ఆహార పొట్లాల పంపిణీ మాస్కులు శానిటైజర్స్ వితరణ, కరోనా పేషెంట్లకు ఆహారం అందించడం అందుకుగాను అన్ని జిల్లాలలోనూ అధికారుల నుంచి ప్రశంసా పత్రాల అందుకున్న ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ, జీవో నెంబర్ 77 గడిచిన నాలుగు సంవత్సరాలుగా నిరంతరం ప్రభుత్వంతో పోరాటాలు చేస్తూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించాలి పోరాటం చేస్తూనే జీవో నెంబర్ 107 %ౘ%108 పై నిరంతరం పోరాటాలు చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం బీసీ హాస్టల్లో ఎస్సీ హాస్టల్ లో వెల్ఫేర్స్ హాస్టల్స్ లో వారితో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా విద్యార్థి పరిషత్ నిరంతరంగా విద్యార్థులతో మమేకమై ఉంటుంది. కనుక విద్యార్థి మిత్రులారా రండి కదలి రండి మీరు కూడా ఈ జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని వేడుకలలో పాలుపంచుకుంటారని ఆశిస్తున్న.

# కర్నూలు ఎం.పిగా నాగరాజు గెలవడంతో తిరుపతిలో మొక్కు తీర్చుకున్న టిడిపి కార్యకర్త

**మెట్ల మార్గాన మోకాళ్ళ పై నడుచుకుంటూ వెళ్లి**
**మొక్కు తీర్చుకున్న బాలాజీ**

**కర్నూలు, జులై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

గడిచిన ఎన్నికల్లో కర్నూలు ఎం.పిగా బస్తిపాటి నాగరాజు విజయం సాధించడంతో టిడిపి కార్యకర్త తిరుపతిలో మొక్కు తీర్చుకున్నాడు.. ఎం.పి సొంత గ్రామం పంచలింగాల కి చెందిన బాలాజీ అనే కార్యకర్త సోమవారం మెట్ల మార్గాన మోకాళ్ళ పై నడుచుకుంటూ కొండ పై కి వెళ్లి స్వామి వారి దర్శనం చేసుకొని మొక్కు తీర్చున్నారు.. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఎం.పి నాగరాజు అంటే మొదటి నుంచి తనకు ఎనలేని అభిమానమని, ఆయన ఎం.పి గా గెలిస్తే తిరుపతి మెట్ల మార్గాన మోకాళ్ళ పై కొండ పైకి వస్తానని మొక్కుకున్నానన్నారు.. ఆ మొక్కును ఇప్పుడు తీర్చుకున్నానని తెలిపారు.. కాగా గడిచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి కర్నూలు ఎం.పి గా పోటీ చేసిన నాగరాజు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీ.వై రామయ్య పై ఒక లక్ష్యా పదకొండు వేల పై చిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.





## అక్రమ మట్టి తవ్వకాలను ఆపండి



**బేతంచెర్ల, జూలై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల పరిధిలోని కోలుములపల్లె గ్రామంలోనీ పొలాల నుండి సేకరిస్తున్న అక్రమ మట్టి తవ్వకాలను ఆపాలని ఆ గ్రామ రైతులైన ఉన్నం చంద్రశేఖర్,నాగరాజ్,రమేష్ ,తదితరులు సోమవారం తాసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తాసిల్దార్ దేవనాథ్,ఎస్సై శివ శంకర్ నాయకు,లకు వినతి పత్రానందు చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామ సమీపాన వెళ్తున్న రహదారి కోసం ద్వారకమై కంపెనీ యాజమాన్యం రోడ్డు పక్కనే పెద్ద ఆగాదాలను తవి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు.రోడ్డు పక్కనే పెద్ద పెద్ద గుంతలు ఉండడంతో మేతకు వెళ్ళిన పశువులు పొలాలకు వెళ్లిన రైతులు, వాహనదారులు అదుపుతప్పి గుంతల్లో పడితే ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని తక్షణమే ఆ మట్టి గుంతలకు కారణమైన ఈశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ద్వారకమై కంపెనీ యజమాన్యంపై తక్షణం చర్యలు తీసుకొని తీసిన మట్టి గుంతలను పూర్చి ప్రజలను మూగజీవజాతులను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతులు నారాయణ ఎల్ల స్వాములు వన్నూరు స్వామి గోపాలు శివాజీ ఓబులేసు 100 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుక

**చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**




**పెబ్బేరు, జులై 08 (పీపుల్స్ మోటివేషన్)**

పెబ్బేరు ఉమ్మడి మండల కేంద్రం సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో సోమవార,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుక చేసుకోవడం జరిగింది చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు జనానికి ఎంతో ఉపయోగపడ్డాయని,108 అంబులెన్సులు ఫీజు రియంబర్స్ మెంట్ ఆసరా పింఛన్లు, తాగునీరుకు వ్యవసాయానికి కెనాల్ కాల్వలు, ఆయన ఇలాంటి మహోన్నతమైన ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పార్టీకి ఎంతో సేవ చేశారని గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,సురేందర్ గౌడు, వెంకటేష్ సాగర్,దయాకర్ రెడ్డి, రాజశేఖర్, టి రాములు, సర్వేష, కాశన్న, అదేవిధంగా పార్టీ శ్రేణులు, తదితరలు పాల్గొన్నారు.

## రెండు సంవత్సరాలుగా కళ్ళు దుకాణంలేని ఉమ్మడి గ్రామపంచాయతీ చెలిమిళ్ళ

**మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్‌కు సన్మానం**
**చెలిమిళ్ళ గౌడ సంఘం నాయకులు**
**మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యేతూడి మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్న చైర్మన్**



**పెబ్బేరు, జులై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని 5,6 వ వార్డ్ గౌడ సంఘము సభ్యులు కలిసి, ఇటీవల వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్ ను సోమవారం,శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.గత రెండు సంవత్సరాల నుండి నెలకొన్న కల్లు సమస్యను గౌడ సంగం నాయకులు వారి దృష్టికి తీసుకవెల్లగా ఇట్టి సమస్యను స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి,మంత్రి జూపల్లి కృష్ణారావు,దృష్టి కి తీసుకవెళ్లి సమస్య ను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ వృత్తి పరంగా సమస్య ఉన్న చోట తమ వంతు సహకారం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు కృష్ణయ్య గౌడ్,అలువాల కృష్ణయ్య గౌడ్,సీతారామన్ గౌడ్, నాగరాజు గౌడ్,రమేష్ గౌడ్,బీచుపల్లి గౌడ్,అలువాల రామన్ గౌడ్,అలువాల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు





**కర్నూలు, జులై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రంజిత భాషను కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసారు.. కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం కలెక్టర్ తో భేటి అయిన ఎం.పి నాగరాజు జిల్లాలోని పలు అంశాలపై చర్చించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన ప్రజలతో అధికారులు మర్యాద గా నడ్చుకొని వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు..ఇక అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పరుస్తామని తెలిపారు.

## జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తా..

**కోస్తా ప్రాంతంతో పోటీ పడేలా కర్నూలును తీర్చిదిద్దుతా..**
**పదవిని ఆస్వాదిస్తూ కూర్చోకుండా కష్టపడి పని చేస్తా..ఎం.పి బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు, జులై 08 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు కృషి చేస్తానని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు జిల్లా పత్తికొండలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ హోటల్ శ్రీనివాసులు ను నాగరాజు పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచానని పదవిని ఆస్వాదిస్తూ కూర్చోకుండా కష్టపడి పని చేస్తానని స్పష్టం చేశారు..పారిశ్రామికంగా , ఇరిగేషన్ పరంగా కోస్తా ప్రాంతంతో పోటీ పడేలా జిల్లాను తీర్చిదిద్దుతామన్నారు.. ఇక తెలుగుదేశం ప్రభుత్వంతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఎం.పి నాగరాజు వేదవతి, గుండ్రేవుల నీటి ప్రాజెక్టుల ను నిర్మించడం తో పాటు పరిశ్రమలు తీసుకొచ్చి జిల్లా స్థితిగతులు మారుస్తామని తెలిపారు.

## ట్రామా సెంటర్ ఏర్పాటు ఎందరికో ప్రాణదానం

**సెంటర్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి**

**నల్లగొండ,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడం ఎంతో గొప్ప విషయమని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అయన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద ఏడీపీ సంస్థ ద్వారా సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ట్రామా కేర్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రథమ చికిత్స అందించేందుకు ఏడీపీ సంస్థ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. అలాంటి సమయంలో వారికి తక్షణ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హాస్పిటక్‌కు పంపించేందుకు ముందుగా ట్రామా కేర్ సెంటర్‌లో చికిత్స అందించేలా ఎకరం స్థలంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల ఏడీపీ సంస్థను అభినందించారు. దీనిని త్వరితగతిన పూర్తి చేసి సెప్టెంబర్ 7న ట్రామా కేర్ సెంటర్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఏడీపీ సంస్థను కోరారు. ప్రభుత్వం తరఫున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

## విజయవాడలో కిడ్నీ రాకెట్ కలకలం

**30 లక్షలు ఇస్తామంటూ యువకుడికి మోసం**

**విజయవాడ,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

విజయవాడలో కిడ్నీ రాకెట్ కలకలం సృష్టించింది. కిడ్నీ దానం చేస్తే 30 లక్షలు ఇస్తామని ఆశచూపి గుంటూరుకు చెందిన వ్యక్తిని ఓ ముఠా మోసం చేసింది. ఆపరేషన్ చేయించి కిడ్నీ తీసుకున్నాక.. డబ్బులు ఇచ్చేది లేదంటూ బెదిరించింది. దీంతో బాధితుడు గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. గుంటూరుకు చెందిన గార్లపాటి మధుబాబు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. అతనికి విజయవాడకు చెందిన బాషా అనే వ్యక్తి సోషల్‌మీడియాలో పరిచయమయ్యాడు. మధుబాబు అవసరాన్ని ఆసరాగా చేసుకున్న బాషా.. కిడ్నీ దానం చేస్తే రూ.30 లక్షలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. 30 లక్షల డబ్బు వస్తే తన సమస్యలు అన్నీ తీరుతాయని ఆశపడిన మధుబాబు కిడ్నీ విక్రయానికి ఒప్పుకున్నాడు. మధుబాబు ఒప్పుకోవడంతో ఈ నెల మొదటి వారంలో విజయవాడలోని విజయ హాస్పిటల్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి కిడ్నీ తీసుకున్నారు. ఆపరేషన్ తర్వాత మధు బాబుకు 30 లక్షలు ఇవ్వాల్సి ఉండగా.. కేవలం 1.10 లక్షలు మాత్రమే బాషా ఇచ్చాడు. మిగిలిన డబ్బులు అడిగేసరికి బాషా తన నిజస్వరూపం బయటపెట్టాడు. స్నేహితుడిలా కిడ్నీ దానం చేసినట్లు సంతకం చేశావని మధుబాబుకు తెలిపాడు. కాబట్టి నీకు మిగిలిన డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదంటూ బెదిరించాడు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. డాక్టర్ శరత్‌బాబు, మధ్యవర్తి బాషాపై గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదుచేశాడు.

## ధన్వంతరి ఫౌండేషన్ భారీ మోసం

**అధిక వడ్డీ ఆశచూపి కోట్లల్లో వసూళ్లు**

**హైదరాబాద్,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

అధిక వడ్డీ ఆశ జూపి ధన్వంతరి ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నిర్వాహకులు భారీ మోసానికి పాల్పడ్డారు. ఈ ఫౌండేషన్ ఛైర్మన్ కమలాకర్ శర్మ బాధితుల నుంచి రూ.కోట్లలో వసూలు చేశారు. పెట్టుబడులు పెట్టిన కొందరికి ప్లాట్లను ఇస్తామని చెప్పి మోసం చేశారు. దాదాపు 4 వేల మంది బాధితులు ఇలా మోసపోయినట్లు పోలీసులు గుర్తించారు. బాధితులంతా ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం గమనార్హం. తాము మోసపోయామని తెలుసుకున్న బాధితులు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి ఛైర్మన్ కమలాకర్ శర్మను అరెస్ట్ చేశారు. ధన్వంతరి ఇంటర్నేషనల్ ఫౌండేషన్ రూ.514 కోట్లు డిపాజిట్లు సేకరించినట్లు పోలీసులు వెల్లడించారు. ఫౌండేషన్ పేరు మీద ఉన్న ఆస్తులను జప్తు చేశామని పేర్కొన్నారు. అనంతరం దాదాపు 200 మంది బాధితులతో సీసీఎస్ డీసీపీ శ్వేతారెడ్డి సమావేశం నిర్వహించారు. సీజ్ చేసిన ఆస్తులను విక్రయించి నగదు డిపాజిట్లు చెల్లించే ఏర్పాట్లు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## బాలిక హత్యనిందితుడి కోసం గాలింపు

**వివరాలు వెల్లడించాలని 50వేల రివార్డు**

**అనకాపల్లి,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో సంచలనంగా మారిన బాలిక హత్య కేసులో నిందితుడి కోసం అనకాపల్లి పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. ప్రత్యేక టీమ్‌లుగా ఏర్పడి వేర్వేరు మార్గాల ద్వారా నిందితుడు ఎక్కడున్నాడో కనిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. నిందితుడి ఫొటోలను కూడా పోలీసులు మీడియాకు విడుదల చేశారు. తాజాగా పోలీసులు ఓ ప్రకటన కూడా వెలువరించారు. సురేశ్ అనే నిందితుడు నేరం చేసి పారిపోయిన సమయంలో నలుపు రంగు చొక్కా, ట్రాక్ పాయింట్ ధరించి ఉన్నాడని.. అతని ఆచూకీ తెలిపిన వారికి రూ.50 వేల నగదు బహుమతిని జిల్లా పోలీసులు ప్రకటించారు. ఃాలిక హత్య కేసు నిందితుడి వివరాలు కనుక తెలిస్తే 9440796084, 9440796108, 9440904229, 7382625531 లేదా డయల్ 100, 112 నంబర్లకు ఫోన్ చేయాలని అనకాపల్లి పోలీసులు సూచించారు. నిందితుడి గురించి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని.. వారికి బహుమతి అందజేస్తామని ప్రకటించారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కొప్పుగొండుపాలెంలో ఓ బాలికను నిందితుడు ఈ నెల 6న హత్య చేసిన సంగతి తెలిసిందే. ఆ బాలిక ఇంట్లోకి ప్రవేశించిన అతను ఆమెను విచక్షణారహితంగా కత్తితో పొడిచినట్లుగా పోలీసులు తెలిపారు. ఘటన జరిగినప్పటి నుంచి నిందితుడు పరారీలో ఉన్నాడు. పోలీసులు గాలిస్తున్నప్పటికీ అతని ఆచూకీ తెలియడం లేదు. మరోవైపు, బాలిక మృతిపై ఏపీ ప్రభుత్వం కూడా తీవ్ర స్థాయిలో స్పందించింది. హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. దీన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని అన్నారు. తాము 20కి పైగా ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. నిందితుడి కోసం బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, సినిమా హాళ్లు సహా రద్దీగా ఉండే ప్రాంతాలన్నిటిలో వెతుకుతున్నామని చెప్పారు. నిందితుడు సురేశ్ తెలివిగా ఫోన్ వాడకపోవడంతో అతని ఆచూకీ కనుక్కోవడం పోలీసులకు కష్టంగా మారింది. సురేశ్ పబ్లిక్ టెలిఫోన్ నుంచి అతని కుటుంబ సభ్యులకు కానీ లేదా స్నేహితులతో కానీ, టచ్ లో ఉండే అవకాశం ఉన్నందున వారి కాల్ డేటాను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇప్పటిదాకా పోలీసులు సీసీటీవీ ఫుటేజీ, విశాఖపట్నం జైలులో గతంలో అతను ఉన్నప్పుడు చేసుకున్న పరిచయాలపైనా విచారణ చేస్తున్నారు. త్వరలోనే నిందితుడ్ని పట్టుకుని తీరతామని పోలీసులు గట్టిగా చెబుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసమే సిఎంల భేటీ

**టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**నెల్లూరు,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసమే ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారని సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఒక్క అడుగు తగ్గి సీఎం చంద్రబాబే హైదరాబాద్‌కు వెళ్లారని తెలిపారు. కేసుల కారణంగా కేంద్రం నుంచి వాటాలు తేలేకపోయామని చెప్పారు. విభజన అంశాలపై ముఖ్యమంత్రుల సమావేశంపై మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి వ్యాఖ్యలు విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. మరోసారి చంద్రబాబుపై నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వ్యవసాయశాఖ మంత్రిగా కాకాణి ఆ రంగానికి ఏమీ చేయలేదని సోమిరెడ్డి ఆరోపించారు. మైక్రో ఇరిగేషన్ కోసం కేంద్రం ఇచ్చిన నిధులను కూడా ఖర్చు చేయలేకపోయారని విమర్శించారు. జగన్ ఒక నియంతలా వ్యవహరించారని, ఆయన హయాం కర్మ్యాని తలపించిందని అన్నారు. వైసీపీ పాలనలో తిరుమలను భ్రష్టు పట్టించారని, ఆలయ పవిత్రతను దెబ్బ తీశారని మండిపడ్డారు. బెంగళూరు రేవ్ పార్టీలో కాకాణి కారు పాస్ దొరికిందని చెప్పారు. వైసీపీ హయాంలో రాష్ట్రం డ్రగ్స్, గంజాయికి కేంద్రంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన అంశాలపై తెలుగు రాష్ట్రాల భేటీపై మాజీ మంత్రి కాకాణి నిన్న తీవ్ర విమర్శలు చేశారు. అసలు రేవంత్ రెడ్డితో చంద్రబాబు ఏం చర్చించారో మీడియాకు చెప్పాలని డిమాండ్ చేశారు. టీటీడీ ఆస్తుల్లో తెలంగాణ వాటా కోరింది నిజమా? కాదా? చెప్పాలన్నారు. ఆంధ్ర రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు రూపంలో ఏపీకి పాపం తగిలిందని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికి పారిపోయి ఏపీకి వచ్చారని ఎద్దేవా చేశారు. ఏపీకి చెందిన ఆస్తులను వదిలేసి ఎందుకు పారిపోయి వచ్చారని నిలదీశారు.

## రెండు కళ్లయితే సాగర్, శ్రీశైలంలపై ఎందుకు చర్చించలే

**గుంటూరు,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలు తనకు రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు చేసిన కామెంట్‌పై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు మండిపడ్డారు. రెండు రాష్ట్రాలు రెండు కళ్లు అంటే అర్థమేంటని ప్రశ్నించారు. తెలంగాణ డిమాండ్లకు అంగీకరించినట్లేనా అని చంద్రబాబును నిలదీశారు. బాబు మాటలు చూస్తుంటే ఏపీకి ఏదో ద్రోహం తలపెట్టినట్లు కనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల సమస్యలపై ఇద్దరు ముఖ్యమంత్రులు ఎందుకు చర్చించలేదని అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఏపీలోని పోర్టులో తెలంగాణ వాటా అడుగుతుందని.. టీటీడీ బోర్డు, ఆదాయంలోనూ వాటా కోసం తెలంగాణ పట్టుబట్టిందని అన్నారు. తెలంగాణకు వాటా ఇవ్వడానికి చంద్రబాబు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఇద్దరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై వచ్చిన వార్తలు నిజమేనా అని నిలదీశారు. సమాధానం చెప్పకుండా ఎందుకు తప్పించుకుంటున్నారని ప్రశ్నించారు. తెలంగాణ డిమాండ్లకు బాబు అంగీకరించినట్లేనా అని అన్నారు. మౌనం అర్ధాంగీకారం అనుకోవాల్సి వస్తోందని చెప్పారు. విభజన అంశాలపై చర్చను రహస్యంగా ఉంచాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఏపీ సీఎంగా ఉండి రెండు రాష్ట్రాలు సమానం అని అంటారా? అని మండిపడ్డారు. ఏపీకి చంద్రబాబు ఏదో ద్రోహం తలపెట్టినట్లు కనిపిస్తోందని అన్నారు. పార్టీ పరంగా బాబుకు రెండు రాష్ట్రాలు రెండు కళ్లు కావచ్చు.. ఏపీ ప్రభుత్వపరంగా చంద్రబాబు వైఖరేంటో చెప్పాలి. నాగార్జునసాగర్‌లో ఎన్నో సమస్యలు ఉన్నాయని.. దాని మీద చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు. రాష్ట్ర విభజన వల్ల ఏపీకి తీవ్ర అన్యాయం జరిగిందని అంబటి రాంబాబు అన్నారు. విభజన జరిగాక పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ దాన్ని వినియోగించుకోకుండా చంద్రబాబు ఎందుకు పారిపోయి వచ్చారని ప్రశ్నించారు. బస్సులో ఉండి పరిపాలన చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందని నిలదీశారు. చంద్రబాబు తప్పు చేసినందుకే మెడ పట్టుకుని గెంటేశారని విమర్శించారు.

# యుద్ధప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ






**అసెంబ్లీ సమావేశాలకు ముందే ఏర్పాటు**
**ఐఎస్‌బి తరహాలో బోర్డు ఏర్పాటుకు చర్యలు**
**విద్యారంగ, పారిశ్రామిక ప్రముఖులలకు సూచన**
**ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ సందర్శించిన సిఎం రేవంత్**



**హైదరాబాద్,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే జులై 23 లోపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ, విద్యా శాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవెలప్మెంట్ పై సమావేశ మయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐ.ఎస్.బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులుండాలి, ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశా నిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా... మరేదైనా విధానం అనుసరించాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఔనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్‌స్టలెంట్ ను నియమించుకోవాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా వ్యవహరిస్తుందన్నారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ హరి ప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

## నేటినుంచి సిఎం రేవంత్ జిల్లాల పర్యటన

**నేడు సొంత జిల్లాలో పలు కార్యక్రమాలకు హాజరు**

**హైదరాబాద్,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నుంచి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఇందులో భాగంగా తన సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. జిల్లా కలెక్టరేట్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా ప్రముఖులతో సీఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయల్దేరనున్నారు. మ. 12.45 గంటలకు మహబూబ్‌నగర్ చేరుకుంటారు. మ. 12.45 నుంచి ఒంటి గంట వరకు కలెక్టరేట్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఉమ్మడి జిల్లా ప్రముఖులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించనున్నారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1.15 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో అభివృద్ధిపై సమీక్షా నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.45 వరకు భూత్పూర్ రోడ్డులోని ఏఎస్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులతో సమావేశం కానున్నారు. సాయంత్రం 6 గంటలకు మహబూబ్‌నగర్ నుంచి తిరిగి హైదరాబాద్‌కు బయల్దేరుతారు.

## ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

**మౌలిక సదుపాయాలపై ఫార్మా కంపెనీలకు బాధ్యతలు**
**కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర వైద్యారోగ్య మంత్రి దామోదర చర్చలు**

**హైదరాబాద్,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పనలకు ఫార్మా కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమావేశం నిర్వహించారు. గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల పూర్వ వైభవానికి సామాజిక బాధ్యతగా ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులను విరివిగా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ప్రాధాన్యత రంగాలైన పేషెంట్ కేర్, శానిటేషన్, డైట్, బయో ? మెడికల్ వేస్టేజ్, డ్రింకింగ్ వాటర్ సప్లైలతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించటానికి అవసరమైన సిబ్బంది, విద్య, వైద్య రంగాలతో పాటు గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ లాంటి అంశాలలో ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ ఫండ్స్‌ను అందించాలని కోరారు. మంత్రి విజ్ఞప్తి మేరకు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల బలోపేతానికి ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ విధులను విడుదల చేసేందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. రాష్ట్రంలోని 12 ప్రముఖ ఫార్మా కంపెనీల ప్రతినిధులు ఈ వారంలో ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులను స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో ప్రాధాన్యత కలిగిన అంశాలపై టెక్నికల్‌గా నివేదికను సమర్పిస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో రోగులకు అవసరమైన, నాణ్యమైన, మెరుగైన సేవలను అందించేందుకు, మౌలిక సదుపాయాలు, మానవ వనరుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే సమర్పించాలని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల సూపరింటెంట్లను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.

## నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం వైఎస్

**మాజీ ఎంపి కెవిపి ప్రశంసలు**

**అమరావతి,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

ఎదుటి వ్యక్తితో పని చేయించుకోవడంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిలో ఒక ప్రత్యేకత ఉండేదని ఆయన సన్నిహిత మిత్రుడు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ 75వ జయంతి కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీ రామచంద్ర రావు మాట్లాడుతూ... వైఎస్ ఒక్కసారి నమ్మాడంటే.. ఆ నాయకుడికి అండగా నిలబడేవారన్నారు. ఆ నాడు హైదరాబాద్‌లో పి.జనార్ధన్‌రెడ్డికి, విజయవాడలో వంగవీటి మోహన్‌రంగాలకు వైఎస్ కీలక బాధ్యతలు అప్పగించారని తెలిపారు. అయితే పార్టీలోని చాలా మంది దీనిని వ్యతిరేకించినా.. వైఎస్ఆర్ మాత్రం వారి పక్షానే నిలబడ్డారని గుర్తు చేశారు. వంగవీటి మోహన్ రంగా సైతం అనంతరం కాంగ్రెస్ పార్టీని ఎంతో బలోపేతం చేశారన్నారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడానికి వంగవీటి రంగానే కారణంగా నిలిచారని కేవీపీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## హిమాచల్‌లో వర్షాలకు జనజీవన అస్తవ్యస్థం

**76 రహదారులను మూసివేసిన అధికారులు**

**సిమ్లా,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

హిమాచల్‌ప్రదేశ్‌లో కొన్ని రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలు జనజీవనాన్ని స్తంభింపజేస్తున్నాయి. పలుచోట్ల భారీ వర్షాల నేపథ్యంలో 76 రహదారులను మూసివేశారు. వీటిలో 52 రహదారులు మండీలో ఉండగా.. 13 సిర్‌మౌర్, 6 శిమ్లాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, శిమ్లా, కంగ్రా, చంబా జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ వర్షాల నేపథ్యంలో సోమ, మంగళవారాల్లో పలు ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ ప్రకటించింది. రాష్ట్రంలో పలు చోట్ల జులై 10, 11 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసిన భారత వాతావరణ శాఖ జులై 13వరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గడిచిన 24గంటల్లో శిమ్లాలోని రాంపుర్ బుషార్ 33 మి.మీ.ల వర్షపాతం నమోదు కాగా.. సర్హన్ జిల్లాలో 11 ఎం.ఎం, వంగ్టూ (కిన్నార్) 8 ఎం.ఎం చొప్పున నమోదైంది. మరోవైపు, ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న వానలతో నదులు ఉప్పొంగుతున్నాయి. ప్రమాదకర పరిస్థితులు తలెత్తితే.. సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని కేంద్రం ఇప్పటికే రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.

## కాశ్మీర్‌లో ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రదాడి

**ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలు**

**శ్రీనగర్,జూలై8(పీపుల్స్ మోటివేషన్):**

జమ్మూకశ్మీర్‌లో వరుస ఉగ్రఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సోమవారం భారత ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. కథువా జిల్లాలోని మాచేడి ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఇదిలా ఉంటే.. రాజౌరీ వద్ద మార్ఝుకోట్ సైనిక శిబిరంపై ఆదివారం తెల్లవారుజామున ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఓ సైనికుడికి గాయాలయ్యాయి. సైనికులు ఎదురుకాల్పులు జరపడంతో చీకట్లో ఉగ్రవాదులు పరారయ్యారు. వీరిని పట్టుకోవడానికి సైన్యం గాలింపు చేపట్టింది. మరోపక్క కుల్గామ్ జిల్లాలో రెండు రోజులుగా రెండు గ్రామాల్లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లలో ఆరుగురు మృతి చెందారు. శనివారం ప్రారంభమైన ఈ ఎన్‌కౌంటర్లలో ఇద్దరు జవాన్లు అమరులయ్యారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation




### ప్రెగ్నెన్సీ వార్తలపై సోనాక్షిసిన్హా స్పందన

బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా గత నెలలో తన ప్రియుడు జహీర్ ఇక్బాల్ ను పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆమె గర్భవతి అంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ వార్తలపై ఓ ఇంటర్వ్యూలో ఆమె స్పందించారు. తాను గర్భవతి అనే ప్రచారంలో నిజం లేదని ఆమె స్పష్టం చేశారు. ఆసుపత్రికి వెళ్తే తాను ప్రెగ్నెంట్ అంటూ ప్రచారం చేస్తున్నారని... అందుకే తాము ఆసుపత్రికి వెళ్లాలనుకోవడం లేదని చెప్పారు. సోనాక్షి సిన్హా తండ్రి శత్రుఘ్న సిన్హా ఇటీవల జ్వరం కారణంగా ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. ఆ సందర్భంగా ఆయనను చూసేందుకు సోనాక్షి ఆసుపత్రికి వెళ్లారు. దీంతో, ఆమె గర్భవతి అంటూ ప్రచారాలు మొదలయ్యాయి. సోనాక్షి, ఇక్బాల్ ఇద్దరూ 'డబుల్ ఎక్స్ఎల్' సినిమాలో కలిసి నటించారు.



# కమల్ అంతటి నటుడిని చూడలేదు

## భారతీయుడు ప్రీ ఈవెంట్‌లో బ్రహ్మానందం

'భారతీయుడు 2' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొనడం తన అదృష్టమని నటుడు బ్రహ్మానందం అన్నారు. కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన 'భారతీయుడు 2' జులై 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం మాట్లాడుతూ కమల్ హాసన్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు. కమల్ హాసన్ వయసు ఎంతో నాకు తెలీదు. నేను చదువుకునే రోజుల నుంచి ఆయన్ని చూస్తూనే ఉన్నా. 'సాగర సగమం' చాలాసార్లు చూశాను. అందులో ఆయన నటించిన విధానం చూస్తే ఆశ్చర్యమేసింది. కమల్ హాసన్ శరీరంలోని ప్రతిభాగం పరిధిమేరకు నటిస్తుంది. అలా చేయగల ఏకైక నటుడు ప్రపంచంలో కమల్ హాసన్ మాత్రమే. ఆయన గొప్ప నటుడని ప్రతిఒక్కరూ అని తీరాలి. ఇండస్ట్రీలో ఉన్న నటులంతా కమల్‌హాసన్ చేసిన పాత్రల్లాంటివి ఒక్కసారైనా చేస్తే బాగుండు అనుకుంటారు. ఆయన మేకప్ వేసుకోవడం కోసం ఒక్కోసారి 7గంటల సమయం తీసుకుంటారు. తన జీవితాన్ని ఇండస్ట్రీకి అంతలా అంకితమిచ్చారు. ఎప్పుడూ మేకప్, యాక్టింగ్ ఈ రెండిరటి గురించే ఆలోచిస్తారు. ఆయన చేయని పాత్రలు లేవు. ప్రతి పాత్రకు జీవం పోస్తారు. ముఖ్యంగా 'భారతీయుడు'లో ఆయన నటన అద్భుతం. భారతీయ సినీపరిశ్రమలో శంకర్ లాంటి ప్రతిభ ఉన్న దర్శకులు చాలా తక్కువ మంది ఉంటారు. ఈ చిత్రబృందంలోని వారితో నేను గతంలోనూ పని చేశానని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉంది. కానీ, కమల్ హాసన్‌తో కూడా కలిసి పని చేశాను అని చెప్పడానికి గర్వంగా ఉంది. ఆయన సినిమాలో మనం చేశాం అని కొన్ని దశాబ్దాల తర్వాత కూడా గుర్తుతెచ్చుకొని ఆనందిస్తాం అంటూ ప్రశంసలు కురిపించారు. తాను కాలేజీలో చదువుకొనే సమయంలో మిమిక్రీ చేసినట్లు బ్రహ్మానందం తెలిపారు. అందరూ ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌లను ఇమిటేట్ చేస్తే తాను మాత్రం కమల్ హాసన్ వాయిస్‌ని మిమిక్రీ చేసేవాడినన్నారు. ఇటీవల శ్రుతిహాసన్ ఎదుట మిమిక్రీ చేస్తే 'నాన్నలానే మాట్లాడారు' అని చెప్పడంతో తనలో ఇంకా కాన్ఫిడెన్స్ పెరిగిందని తెలిపారు. స్టేజ్‌పై కమల్ హాసన్‌లా మాట్లాడి ఈ హాస్యబ్రహ్మ అందరినీ అలరించారు.

## నన్ను దోషిగా పరిగణించడం తగదు

**మా కు లేఖ రాసిన నటిహేమ**

తనను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) నుంచి తొలగించడం అన్యాయమని నటి హేమ అన్నారు. తిరిగి సభ్యత్వం కల్పించాలని కోరారు. ఇటీవల బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసులు ఆమెను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో అసోసియేషన్ నుంచి హేమను సస్పెండ్ చేసినట్లు 'మా' ప్రకటించింది. ఈ అంశంపై తాజాగా ఆమె బహిరంగ లేఖ రాశారు. దాన్ని మా అధ్యక్షుడు మంచు విష్ణుకు అందజేశారు. తాను నిర్దోషినని పేర్కొన్నారు. 'మీడియా నాపై అనేక నిరాధారమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలో దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్‌లో నేను పరీక్షలు చేయించుకున్నా. వాటిలో నేను డ్రగ్స్ తీసుకోలేదని స్పష్టమైంది. త్వరలోనే పోలీసులు చేసిన పరీక్షల్లోనూ ఇవే రిజల్ట్స్ వస్తాయని నాకు నమ్మకం ఉంది. ఈలోపే నన్ను దోషిగా భావించి 'మా' సభ్యత్వం రద్దు చేయడం సరైంది కాదని భావిస్తున్నా. గత కొన్ని రోజులుగా నాపై జరుగుతోన్న ప్రచారం వల్ల నేను తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నా. ఈ పరిస్థితుల్లో నాకు 'మా' అండగా ఉండాలని కోరుకుంటున్నా. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నా. ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నా. ఇలాంటి ప్రచారం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటి నుంచి నన్ను రక్షించాల్సిన బాధ్యత 'మా'పై ఉంది. ఈ విషయాన్ని గమనించి నాపై సస్పెన్షన్ ఎత్తివేస్తారని ఆశిస్తున్నా' అని ఆ లేఖలో పేర్కొన్నారు.



## కల్కి రికార్డు కలెక్షన్లు

### 900 కోట్లు దాటిన వసూళ్లు

**ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తూ కాసుల వర్షాన్ని కురిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 11 రోజుల్లో ఈ మూవీ రూ.900 కోట్లకు (గ్రాస్) పైగా వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఇప్పుడు మరో అరుదైన మైలురాయికి చేరువలో ఉంది. ఇదే హవా కొనసాగితే ఒకట్రెండు రోజుల్లో రూ.1000 కోట్లు మార్కును అందుకోవడం ఇక లాంఛనమే. అప్పుడు ఈ ఘనత సాధించిన ఏడో భారతీయ చిత్రంగా 'కల్కి' నిలుస్తుంది. మరోవైపు హిందీ ప్రేక్షకులు 'కల్కి' మూవీకి ఫిదా అవుతున్నారు. ప్రభాస్, అమితాబ్ యాక్షన్ సీక్వెన్స్, నాగ్ అశ్విన్ టేకింగ్, విజువల్ ఎఫెక్ట్స్ తదితర సన్నివేశాలు అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలో బాలీవుడ్‌లో రూ.200 కోట్లు (గ్రాస్) వసూలు చేసిన మూవీగా 'కల్కి' నిలిచింది. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' తర్వాత హిందీలో రూ.200 కోట్లు వసూలు చేసిన మూవీ ఇదే కావడం గమనార్హం. ఇక ప్రభాస్ సినిమాల పరంగా చూస్తే ఇదే రెండో అత్యధిక గ్రాస్ వసూళ్లు సాధించిన చిత్రం. ఇక నార్త్ అమెరికాలో ఇప్పటివరకూ ఏ దక్షిణాది చిత్రమూ సాధించని అరుదైన ఫీట్‌ను కల్కి సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ 16 మిలియన్ డాలర్లు వసూలు చేసినట్లు ట్రేడిరగ్ వర్గాలు అంచనా వేశాయి. అంతేకాదు, బుక్ మై షోలో కోటికి పైగా టికెట్ల విక్రయమైన చిత్రంగానూ రికార్డు సృష్టించింది. అలాగే, హైదరాబాద్‌లోని ఎంబిఎం సినిమాస్‌లో అతి తక్కువ సమయంలో రూ.3కోట్లు కలెక్ట్ చేసిన చిత్రంగా కల్కి నిలిచింది.**




## మంచుమనోజ్ కుమార్తెకు నామకరణం

### దేవసేన శోభా ఎంఎం అని పేరు

మంచు మనోజ్ దంపతులు వారి కుమార్తెకు పేరు పెట్టారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు. ఏప్రిల్‌లో వీరికి పండంటి ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసిందే. ఈ పాపను తామంతా ముద్దుగా 'ఎంఎం పులి' అని పిలుచుకుంటున్నట్లు గతంలో మంచు లక్ష్మి చెప్పారు. తాజాగా ఆ పాపకు బారసాల చేశారు. ఈ ఫొటోలను మనోజ్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. కుమార్తెకు 'దేవసేన శోభా ఎంఎం' అని పేరు పెట్టినట్లు మనోజ్ తెలిపారు. 'శివుడి దయతో, మీ అందరి ప్రేమతో మా పాపకు ఈ పేరు పెట్టాం. మీ దీవెనలు కావాలి. శివ భక్తుడిగా.. సుబ్రహ్మణ్య స్వామి భార్య పేరు వచ్చేలా 'దేవసేన' అని పెట్టాం. మా అత్తగారు శోభా నాగిరెడ్డి పేరు వచ్చేలా 'శోభా' అని యాడ్ చేశాం' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా మంచు లక్ష్మి కి మనోజ్ ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. మొదటినుంచి ఆమె ఎంతో సపోర్ట్‌గా నిలిచిందన్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను ఆయన అభిమానులతో పంచుకోగా అవి వైరల్ అయ్యాయి. అందులో మోహన్‌బాబు దంపతులతో పాటు మౌనిక రెడ్డి కుటుంబసభ్యులు ఉన్నారు. ఈ పోస్ట్‌కు పలువురు నెటిజన్లు స్పందిస్తూ అభినందనలు చెబుతున్నారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో గతేడాది మనోజ్ ` మౌనికలు వివాహం చేసుకున్నారు. కొన్నాళ్లుగా నటనకు దూరంగా ఉన్న ఈ హీరో ప్రస్తుతం 'వాట్ ది ఫిష్'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వరుణ్ కోరుకొండ దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. నిహారిక కీలకపాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.



## షణ్ముఖలో పవర్‌ఫుల్ రోల్‌లో ఆది సాయికుమార్

వైవిధ్యమైన చిత్రాలను, విభిన్నమైన కథలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ చిత్రం షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్ ఈ పోస్టర్ అందరిలోనూ ఆసక్తిని రేపుతుంది. ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది నటిస్తున్న విషయం తెలిసిందే. పోలీస్‌డ్రెస్‌తో ఆది పవర్‌ఫుల్‌గా కనిపిస్తుండగా, ఆయన వెనకాల షణ్ముఖ సుబ్రహ్మణ స్వామి కనిపించడం, పోస్టర్ చూసిన అందరిలోనూ పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు మట్లాడుతూ ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అన్ని భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణనంతర పనులు మొదలుకానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది అన్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com